

## మున్నూరుకాపులకు దామాషా ప్రకారం టిక్కెట్లు కేటాయించాలి



హైదరాబాద్ : అక్టోబర్ 25(వాయిస్ టుడే): రాష్ట్రంలోని అధిక జనాభా గల మున్నూరుకాపులకు జనాభా దామాషా ప్రకారం బిఆర్ఎస్ పార్టీ 10 టికెట్లు కేటాయించిన నేపథ్యంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డిని, రాజ్య సభ సభ్యులు కోవా లక్ష్మణ్ పటేల్ ను కలిసి బీజేపీ పార్టీ కూడా రాష్ట్రంలోని మున్నూరు కాపులకు టికెట్లను అభ్యర్తిత్వ ఆశావాహులకు అధికంగా కేటాయించినట్లయితే వారిని మేము గెలిపించు కుంటామని రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్లపాటి లక్ష్మీనారాయణ, ఆర్ వి మహేందర్, తేల్ల హరికృష్ణ, బి నర్సింగ్ రావు పాలొన్నారు.

## తూము మనోజ్‌కు జనసేన టికెట్ కేటాయిస్తే కూకట్‌పల్లిలో జయకేతనం ఎగుర వేయడం ఖాయం



ప్రతిష్టాత్మకమైన కూకట్‌పల్లి నియోజకవర్గంలో విభిన్నమైన ప్రాంతాల వారితోపాటు వివధ వర్గాల ప్రజలు నివసిస్తున్న కూకట్ పల్లి మినీ ఇండియాగా పేరు పొందింది. రాజకీయ నేపథ్యంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట ప్రాంతానికి చెందిన స్థానికుడు తూము మనోజ్ కుమార్ గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పటి నుండి చిరంజీవి వెన్నంటే ఉన్నారు. ఆయన 2009 లో రాష్ట్ర బీసీ కోఆర్డినేటర్ గానూ, హైదరాబాద్ సిటీ జనరల్ సెక్రటరీ గా పని చేశారు. ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం చేసిన అనంతరం కాంగ్రెస్ టెలికామ్ అడ్వైసరీ కమిటీ సభ్యులుగా పనిచేశారు. బ్లడ్ క్యాంపులు, అనాధ పిల్లలకు బట్టల పంపినీ లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారు. సినీ నటులు జీవిత రాజశేఖర్ లు బ్లడ్ అమ్ముకుకుంటున్నారని చిరంజీవిపై ఆరోపణలు చేసిన సమయంలో వాళ్లపై పరువు నష్టం దావ కేసువేశారు. ప్రస్తుతం మున్నూరుకాపు రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీగా ,భారతీయ కాపు ఐక్య వేదిక వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం నవంబర్ లో జరగనున్న ఎన్నికల్లో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో రోజురోజుకు ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆయా పార్టీల అధినాయకత్వం తర్జన భర్జనలు పడుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీ అభ్యర్థులను ముందుగా ప్రకటించి ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో బీజేపీ, జనసేన పారీ అధినాయకత్వం ఇప్పటికీ తమ అభ్యర్థుల పరకటించడంలో నేటికీ స్పష్టత లేకపోవడంతో ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశిస్తున్న ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు తలమునకలై అధినాయకత్వం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కాగా స్థానికంగా అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు ఉన్న నాయకుడు, కూకట్ పల్లి నియోజకవర్గం లో అవపోసన పట్టిన మున్నూరు కాపు నేత స్థానికుడైన తూము మనోజ్ కుమార్ కు జనసేన పార్టీ టిక్కెట్ కేటాయిస్తే కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ జయకేతనం ఎగుర వేయడం ఖాయమని, ఈవిషయంలో అధిష్టానం ఆలోచించాల్సిన అవసరం ఉందని కొందరు రాజకీయాల్లో తలపండిన నేతలు సూచిస్తున్నారు.



## తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం..

### కె సి ఆర్ ను ప్రజలు నమ్మేస్థితిలో లేరు

### నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరి రావు.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో 25 అక్టోబర్ 23: నిర్మల్ నియోజకవర్గం ఎంఎల్ఏ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, తొమ్మిదేళ్ళలో ఎంతో మంది అమాయక యువకులను, నిరుద్యోగులను, మహిళలను పేద ప్రజలను అన్ని వర్గాల ప్రజలను పథకాల పేరుతో మోసం చేశారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. మామడ మండలంలోని కమల్ కోట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు లంబాడీ లాల్ సింగ్, గన్మెన నాగేష్ లు బి ఆర్ ఎస్ కు గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు మరియు సారంగాపూర్ మండల ఉపాధ్యక్షులు గుంటుక నవీన్ బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొత్త హామీలతో మోసం చేయడానికి వస్తున్న కేసీఆర్ ను ప్రజలు తరిమికొడతారన్నారు. కేసీఆర్ పరిపాలనను ప్రజలంతా విస్మరించారని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకటేనని ప్రజలకు అర్థమైందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధినాయకురాలు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాటం చేశానని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కొత్తపల్లి విలాస్ రావు,ఒలత్రి రాజు,బొల్లోజీ నర్సయ్య,రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ కార్యాలయం ప్రారంభం..**

మామడ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ప్రారంభించారు. నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకుల మోసపూరితమైన మాటలను ప్రజలు నమ్మరని, ఈ సారి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని అన్నారు.

## బెల్ట్ షాపులపై రైడింగ్ ఇద్దరిపై కేసు నమోదు,

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామం లో బెల్ట్ షాపులపై అతని నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించి మద్యం అమ్ముతున్నట్లు సమాచారం మేరకు నవాబుపేట ఎస్సై పురుషోత్తం బెల్ట్ షాపులపై దాడులు జరిపి సున్నాల కృష్ణయ్య. జెట్టి గారి యాదయ్య గౌడ్ .ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## దుర్గామాత శరన్న నవరాత్రులు ముగించుకొని దేవి యూత్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో శోభయాత్ర



ముస్తాబాద్ అక్టోబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలో ఈరోజు దేవి యూత్ అసోసియేషన్ వారి దుర్గామాత శరన్న నవరాత్రులు ముగించుకొని అమ్మవారి శోభాయాత్రను గ్రామంలోని వీధిలో గుండా అంగరంగ వైభవంగా నిర్వహిం‌చారు అనంతరం మహిళలు గ్రామ ప్రజలు అమ్మవారికీ భక్తిశ్రద్ధలతో మంగళ హారతులు ఇచ్చారు. యువకులు గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## "ముగ్గురు బైక్ దొంగలు అరెస్ట్ "

భద్రాచలం టౌన్ : భద్రాచలం వెంకటేశ్వర కాలనీ కి చెందిన అరికల రాజా శేఖర్ S/o రమేష్ , 33 సం రాలు అనే వ్యక్తి తన యొక్క పల్సర్ కంపెనీ కి చెందిన 150 సీసీ బైక్ ను తన ఇంటి ముందు నిలిపి ఉంచగా ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు అని పిర్యాదు చేయగా అట్టి పిర్యాదు లో భాగంగా ఈ రోజున ఫారెస్ట్ చెక్ పోస్ట్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా భద్రాచలం వైపు నుండి సారపాక వైపు పల్సర్ బైక్ పై వెళ్తున్న బానోత్ మోహన్ అనే వ్యక్తిని అపి వాహన పత్రాలు ను చూపమని అడుగ్గాగా అతను పొంతన లేని సమాదానాలు చెప్పగా అదుపులోనికి తీసుకొని విచారించగా అది దొంగిలించిన వాహనం అని చెప్పగా అక్కడ అందుబాటులో ఉన్న పంచులు సమక్షంలో వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతనిని అడుగ్గా అతనితో పాటు దొంగతనమునకు పాల్పడిన వారిలో తుర్రం వెంకటేశ్వర్లు, బోయిని దుర్గ ప్రసాద్ మరియు తుర్రం యుగంధర్ లు ఉన్నారని చెప్పి ఒప్పుకోనగా వారిని వెదుకగా తుర్రం యుగంధర్ అనే వ్యక్తి పరారిలో ఉండగా మిగతా ఇద్దరినీ అదుపులో తీసుకొని విచారించి మొత్తం ముగ్గురు వ్యక్తులు ని కోర్ట్ నందు హాజరు పరిచటం జరిగింది

## ఎన్నికల్లో భాగంగా పోలీస్ కవాతు



ముస్తాబాద్ అక్టోబర్ ..25 (వాయిస్ టుడే ప్రతినిధి ) ముస్తాబాద్ మండల కేంద్రంలోని బుధవారం రోజున స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో ఎన్నికల్లో భాగంగా బిఎస్ఎఫ్ ఫోర్స్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించా రు, ఈ కార్యక్రమానికి సిరిసిల్ల రూలర్ సీఐ సదన్ కుమార్, హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో నిర్వహిస్తున్న బందోబస్తులో ముస్తాబాద్ తేర్లుమద్ది లో బిఎస్ఎఫ్ ఫోర్స్ తో కవాతు నిర్వహించామని తెలిపారు, మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన పోలీస్ కవాతు కొత్త బస్టాండ్ చౌరస్తా, పాత బస్టాండ్, మార్కెట్, పెద్ద బజార్, మీదుగా హై స్కూల్ చౌరస్తా, హెడ్ పోస్టాఫీస్, వరకు కవాతు కొనసాగించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను అతి సమస్యాత్మక మైనవిగా గుర్తించినందున ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు, ప్రజలందరూ స్వతంత్రంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు,

## ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ సమక్షంలో భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (వాయిస్ టుడే): దోమకొండ మండలం సంగమేశ్వర్, సీతారామ్ పల్లి, అంబారీపేట్ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది, కామారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర్ పల్లి కి సుమారు 100 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ ఎస్ పార్టీలో చేరారు. గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి లు వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గంప గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో భారతదేశంలో ఎ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి జరిగిందని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రంలో చూపిస్తే ముక్కు నేలకు రాస్తానని అన్నారు. దేశ ప్రధాని మోడీ స్వంత రాష్ట్రంలో నాణ్యమైన కరెంట్ లేదని అన్నారు. రైతు సంక్షేమం కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారీ మెజారిటీతో కామారెడ్డి నియోజికవర్గం నుండి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మెన్ తిర్మల్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముజీబుద్దిన్ దోమకొండ మండల నాయకులు పాల్గొన్నారు.

## బాలరాముడిని ఘనంగా స్వాగతం పలికిన విశ్వహిందూ పరిషత్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25 (వాయిస్ టుడే): దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మరియు భార్గవ పిక్చర్స్ వారి సంయుక్త నిర్వహణలో అయోధ్య డెవలప్మెంట్ అథారిటీ వారి పర్యవేక్షణలో అయోధ్య నగరంలో ప్రతిష్టించబోయే బాలరాముడిని ఘనంగా స్వాగతం పలికిన విశ్వహిందూ పరిషత్ నాయకులు విశ్వహిందూ పరిషత్ హిందూ వాహిని ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో గల ధర్మశాల వద్ద ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో అంగరంగ వైభవంగా భక్తుల కోలాహం నడుమ విజయవంతంగా పూర్తియినది ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోపాల కృష్ణ బొల్లి రాజు సమాల గంగారెడ్డి నిత్యానంద%శీ%, ప్రసాద్ , పాపారావు, వాహిని జిల్లా అధ్యక్షులు సాయి కిరణ్.నగర అధ్యక్షులు తరుణ్ గౌడ్, తదితరులు పాలొన్నారు.

## తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అదికారి పాత్రికేయుల సమావేశం ఎర్పాటు

కామారెడ్డి బ్యూరో అక్టోబర్25 (వాయిస్ టుడే): తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ టి.వి, రేడియో లలో ఏదేని ప్రకటనలు,/ ఇంటర్వ్యూ లు, క్యాంపైన్ తదితర పొలిటికల్ కు సంబంధించి ముందుగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నందు అనుమతి పొందు విషయమై చర్చించుటకు జిల్లా ఎన్నికల అధికారి తేదీ: 26-10-2023 న ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో సమావేశం ఏర్పాటు చేసినట్లు డిపిఅర్ఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## ఆర్టీసీ కార్మికులకు అండక ఉంటా. . ఓటు వేసి గెలిపించండి! కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్

పెద్దపెల్లి జిల్లా: అక్టోబర్. 25 (వాయిస్ టుడే) ఆర్టీసీ కార్మికులకు మాయమాటలు చెప్పి మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.. బుధవారం ఉదయం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులను కలిసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. దాదాపుగా గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న నన్ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మాయమాటలతో కార్మికులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి మీ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయం కల్పించాలని ఎన్నికల కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు...




## బిజెపి నాయకులతో ఈటెల రాజేందర్ సబ స్థలంను పరిశీలించిన మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్

మెదక్ గజ్వేల్ వాయిస్ టుడే ప్రతినిధి :- భారతీయ జనతా పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గజ్వేల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గురువారం నాడు ఈటల రాజేందర్ ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ కు విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గ బిజెపి నాయకులకు , కార్యకర్తలు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా మెదక్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్, కోరారు. ఈ సభకు భారీ ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు ఈటెల అభిమానులు తరలివస్తున్నారని , ఈటెల కోసం గజ్వేల్ నియోజక ప్రజలు ఎదురుచూస్తున్నారని , గజ్వేల్ లో జరిగే సభ ఈటెల తన అభిమానులతో కార్యకర్తలతో కల్వనున్నారని, ఈ సభను కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయాలని మీడియాతో మాట్లాడుతూ వర్గంటి రామ్మోహన్ గౌడ్ తెలిపారు. అనంతరం భారీ బహిరంగ సభ గ్రౌండ్ను పరిశీలించిన బీజేపీ మెదక్ పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ , సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , జిల్లా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ,అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా ,, సంఖ్యా యాదగిరి,నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం నుంచి మేరా మీట్టి.. మేరా దేశ్ ర్యాలీ

వాయిస్ టుడే.బోధన్. ఎడపల్లి మండలంలో బుధవారం ఆజాదిక అమృత్ మహెూత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం శాఖ పిలుపు మేరకు.నా మట్టి నా దేశం.కార్యక్రమంలో ఎడపల్లి మండలం పరిషత్ కార్యాలయంలో నుంచి ర్యాలీ లో భాగంగా నిర్మించడం ఎంపీడీవో కార్యాలయం నుండి మంగల్పహాడ్ చౌరస్తా వరకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్, ఏ.ఎన్.ఎం. ఆశ వర్కర్లు, గ్రామపంచా ఇబ్బందులు, కారో బార్లు, సీసీలు, సిఐలు ప్రతి ఒక్క సిబ్బందులు ర్యాలీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోఎంపీడీవో గోపాలకృష్ణ,ఎంఈఓ రామారావు, గ్రామ.పంచాయతీ కార్యదర్శి, ఉదయ భాస్కర్,రాజేశ్వర్, సాయి యాదవ్, రామ్ రెడ్డి, ప్రతి ఒక్క ఉద్యోగం మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు



## గడపగడప కాంగ్రెస్ ఆరు పథకాలు వివరిస్తున్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి



వాయిస్ టుడే, బోధన్, బుధవారం, పట్టణంలోని 15 నెంబర్ వార్డులో మాజీ మంత్రివర్యులు ప్రొద్దుటూరు, సుదర్శన్ రెడ్డి, ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం జరిగింది పట్టణ అధ్యక్షులు భాషా భాయ్, కాంగ్రెస్ నాయకులు శరత్ రెడ్డి, కౌన్సిలర్లు, హనుమంతరావు, శ్రీకాంత్ గౌడ్, పిట్ల సత్యం, ఇమ్రాన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాన్చారి,డిస్టిక్ ఫోకస్ పర్సన్ ప్రమోద్ కుమార్, గుండేటి రాములు, ఉండేటి శంకర్, బాలగంగాధర్.,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో మాజీ డి.సి.సి. బి. చైర్మన్ గంగాధర్ పట్వారి



బోధన్: పట్టణంలో బుధవారం, డిసిసి చైర్మన్ గంగాధర్ పట్వారి, టీపిసిసి మాజీ మంత్రివర్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కలిశారు. ఈనెల 20వ తేదీన శుక్రవారం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు మాజీ, డి. సి. సి. బి. గంగాధర్ పట్వారి. తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ గడపగడప ప్రచారం చేస్తున్నారు.

## చాయి పే చర్చలో మేడపాటి ప్రకాష్ రెడ్డి

బోధన్: నవీపేట్ మండలంలోని బుధవారం రాంపూర్, ఎల్.కె. ఫారం, పత్తే నగర్ గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎం.పీ.ఆర్.) వారి వెంట నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్,ప్రధాన కార్యదర్శి ఆనంద్, సీనియర్ నాయకులు ఉన్నారు.

